మునుగోడులో జనహోరు

నల్లమలలో పూనకాలు

- బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలు సక్సెస్
- కేసీఆర్ కోసం ఎర్రటి ఎండలోనూ మూడున్నర గంటలు వేచి ఉన్న జనం
- అధినేత కేసీఆర్ స్పీచ్‌కు జనం జేజేలు
- కాంగ్రెస్, బీజేపీని కడిగిపారేస్తుంటే ఈలలు, చప్పట్లతో మార్మోగిన సభలు
- ఫుల్ జోష్‌లో బీఆర్ఎస్ శ్రేణులు

వనపర్తి బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ రాక కోసం ఎర్రటి ఎండలోనూ ఓపిగ్గా ఎదురుచూస్తున్న జనం

మహబూబ్‌నగర్/నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): అదే జోరు.. అదే జనహోరు.. ఎటుచూసినా జన ప్రభంజనం.. ప్రజా ఆశీర్వాద సభలకు సీఎం కేసీఆర్ రాకతో మునుగోడు జనం చిందేయగా.. నల్లమల పూనకమూగింది. సీఎం కేసీఆర్ సభలకోసం ఎర్రటి ఎండలోనూ ప్రజలు మూడున్నర గంటలసేపు ఓపికగా వేచి చూశారు. కేసీఆర్ హెలికాప్టర్ చెక్కర్లు కొడుతుంటే కింది నుంచి జనం అభివాదం చేస్తూ పులకించిపోయారు. ఆయన స్టేజీపైకి వస్తుండగా ఈలలు, చప్పట్లతో మార్మోగించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలు దుమ్ము లేపాయి. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు ఊహించని రీతిలో జనం హాజరయ్యారు. మధ్యాహ్నం 12గంటల నుంచే జనం రాక మొదలైంది. భానుడు భగభగమంటున్నా గులాబీ కండువాలే తమకు రక్షణ అనేవిధంగా వాటిని నెత్తిపై కప్పుకొని మరీ అధినేత కేసీఆర్ కోసం ప్రజలు వేచిచూశారు. కేసీఆర్ రాగానే ఈలలు కొడుతూ, జెండాలు ఊపుతూ అభిమానాన్ని చాటుకున్నారు. కేసీఆర్ దాదాపు 30 నిమిషాలపాటు ప్రసంగించగా ఒక్క అంగుళం కూడా కదలకుండా ఆసక్తిగా ఆలకించారు. గువ్వల బాలరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరగా.. చప్పట్లు, ఈలలతో ఆమోదాన్ని తెలియజేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో కూడా సేమ్ సీన్ రిపీట్ అయింది. మధ్యాహ్నం 2 గంటలకు సభ ఉండగా, గంట ముందే పాలిటెక్నిక్ కాలేజీ గ్రౌండ్ నిండిపోయింది. స్థలం లేక చాలా మంది బయట నిలబడ్డారు. చెట్ల నీడన.. రాజావారి బంగ్లా నుంచి సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు. రెండు ఆశీర్వాద సభల్లో కాంగ్రెస్, బీజేపీ నాయకులను ప్రగతి ప్రదాత కడిగి పారేయగా.. జనం చప్పట్లు కొడుతూ కేసీఆర్‌కు మద్దతుగా నిలిచారు. కేసీఆర్ మాటలకు మంత్రముగ్ధులై.. జనం జేజేలు పలికారు.

మునుగోడు సభ గ్రాండ్ సక్సెస్

మునుగోడు ప్రజా ఆశీర్వాద సభకు గ్రాండ్ సక్సెస్ అయ్యింది. సీఎం కేసీఆర్ రాక ఆలస్యమైనా ప్రజలు సాయంత్రం వరకు వేచి చూసి తమ చైతన్యాన్ని ప్రదర్శించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో జనం తరలిరాగా, సీఎం ప్రసంగం ఆద్యంతం సభికుల్లో ఉత్సాహాన్ని నింపింది. మునుగోడు అభివృద్ధి గురించి ప్రస్తావించిన ప్రతిసారి జనం నుంచి విశేష స్పందన లభించింది. విపక్షాలపై కేసీఆర్ పదునైన విమర్శలకు జనం చప్పుట్లు, ఈలలతో స్పందించారు. 'నిన్న ఒక పార్టీ.. ఇయ్యాల ఒక పార్టీ.. రేపొక పార్టీ.. కేవలం డబ్బు మదంతోని, డబ్బు అహంకారంతోని, ఏమైనా చేయగులుతాం.. ప్రజలను కొనగలుగుతాం.. అనుకునేవాళ్ల పట్ల నల్లగొండ చైతన్యం, కమ్యూనిస్టు చైతన్యం మరోసారి చూపెట్టాలి' అని సీఎం కేసీఆర్ పిలుపునివ్వగా.. జనం అరుపులు, కేకలతో స్పందించారు. ఉప ఎన్నికల చైతన్యాన్ని మరోసారి చూపెట్టాలని, ప్రభాకర్‌రెడ్డిని మళ్లీ గెలిపించాలని సీఎం కోరగా, చప్పట్లతో స్వాగతించారు. సీఎం కేసీఆర్ ప్రసంగం ఆద్యంతం జనంలో జోష్ నింపింది. ఉప ఎన్నికల్లో హామీలను 90 శాతం పూర్తి చేశామంటూ సీఎం కేసీఆర్ ప్రసంగం ప్రారంభంలో ప్రకటించగా హర్షధ్వానాలతో స్వాగతించారు. డిండి ఎత్తిపోతల ద్వారా రెండు లక్షల ఎకరాలకు సాగునీటిని ఏడాదిన్నరలోగా పూర్తి చేసి ఇస్తామన్నప్పుడు చప్పట్లు మార్మోగాయి. అవకాశం ఉంటే మళ్లొక్కసారి మునుగోడుకు వస్తానని కేసీఆర్ చెప్పినప్పుడు సభికులు చప్పట్లతో స్వాగతించారు.

హామీలన్నీ నెరవేర్చిన సీఎం కేసీఆర్

వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ): వనపర్తి జిల్లాకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. వనపర్తి ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తన శక్తివంచన లేకుండా పనిచేసినట్టు తెలిపారు. 2016లో ఇచ్చి మాట ప్రకారం వనపర్తి జిల్లా ఏర్పాటు చేశారని, ఎంజీకేఎల్ఐ కింద ఖిల్లాఘణపురం బ్రాంచ్ కెనాల్‌ను నిర్మించి పుష్కలంగా సాగునీరందిస్తున్నట్టు చెప్పారు. 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మెడికల్, ఇంజినీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సీఎం సహకారంతో ప్రజల చిరకాల కోరికను నెరవేరుస్తున్నామని అన్నారు. ఏదుల రిజర్వాయర్ ద్వారా వనపర్తికి సాగునీటి సమస్య పూర్తిగా తొలిగిపోనున్నదని, నియోజకవర్గంలో దాదాపు 1.25 లక్షల ఎకరాలకు సాగు నీరందుతున్నదని తెలిపారు.

నాకు రాజకీయ జన్మనిచ్చింది కేసీఆరే

- ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు

అచ్చంపేట, అక్టోబర్ 26: తనకు రాజకీయంగా జన్మనిచ్చింది సీఎం కేసీఆర్ అని ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు అన్నారు. నాగర్‌కర్నూల్ ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడారు. తనను ఈ స్థాయికి తీసుకొచ్చి అచ్చంపేట ప్రజల గుండెల్లో సుస్థిరస్థానాన్ని కల్పించే విధంగా ఆశీర్వదిస్తూ నాలుగోసారి తనకు బీఆర్ఎస్ బీ-ఫాం ఇచ్చిన సీఎం కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో అచ్చంపేటలో 60 వేల ఎకరాలకు సాగునీరు పారించుకోగలిగామని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు తెలంగాణ సర్కారు రూ.5.50 లక్షలు అందించినట్టు చెప్పారు. అసైన్డ్ భూములు, ఎండోమెంట్ భూములకు హక్కులు కల్పించిన, పోడు భూములకు పట్టాలిచ్చి గిరిజనులకు అండగా నిలిచిన సీఎం కేసీఆర్‌ను చూసి గర్వపడుతున్నట్టు తెలిపారు.



కుట్రకత్తులపై చంద్ర నిప్పులు

- కాంగ్రెస్, బీజేపీలపై ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యంగ్యాస్త్రాలు
- ప్రజా ఆశీర్వాద సభల్లో దుమ్ము లేపే ప్రసంగాలు
- కేసీఆర్ పంచ్‌లకు పులకించి ఈలలేసిన జనాలు

హైదరాబాద్, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ): 'నవంబర్ 30న ప్రజా ఓట్లతో దుమ్ములేవాలె.. నా ముందున్న జనం దమ్ము కేసీఆర్ దమ్ము కాదా? ఈ దమ్ము మొత్తం బైలెల్లితే దమ్ము.. దుమ్ము లేస్తది' అని విపక్షాలను బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ హెచ్చరించారు. చాలా కాలం తర్వాత కేసీఆర్ తన పూర్వ ఉద్యమభాషను భావోద్వేగభరితంగా ఆవిష్కరించారు. 'కేసీఆర్ నీకు దమ్ముందా? కొడంగల్‌కు వస్తవా? కొడవలి పట్టుకొని వస్తవా? గాంధీ బొమ్మద గ్గరకొస్తవా? అంటున్రు.. కేసీఆర్ దమ్మేందో ఢిల్లీకి తెలుసు. దేశం మొత్తానికి తెలుసు' అని తన దమ్మేందో గుర్తుచేశారు. తన బలం ప్రజలేనని తేల్చిచెప్పారు. 'ఇప్పుడు మాట్లాడుతున్న నాయకులు, సిపాయిలు.. తెలంగాణ రాకముందు ఎవరి బూట్లు తుడ్సారో.. ఎవడేం పనిలో ఉన్నారో తెలుసు. నాడు పక్షిలాగా ఊరూరు తిరిగి, యావత్తు తెలంగాణను ఉద్యమంగా మలిచి పోరాడి రాష్ట్రాన్ని సాధించుకున్నాం' అని నిప్పులు చెరిగారు. నిన్నటి దాకా ఒక లెక్క.. ఇప్పటి నుంచీ ఒక లెక్క అన్నట్టే సీఎం కేసీఆర్ గురువారం ప్రసంగాలు దుమ్మురేపాయి. ప్రజా ఆశీర్వాద సభల్లో భాగంగా ఆయన అచ్చంపేట, వనపర్తి, మునుగోడు నియోజకవర్గాల్లో పాల్గొని, ప్రసంగించారు. మూడు నియోజకవర్గాల్లోనూ కేసీఆర్ విపక్షాలపై చంద్రనిప్పులు చెరిగారు. మిగతా పార్టీల రాజకీయ నాయకులు, ఎన్నికల కోసమే రాజకీయాలు చేసే నాయకుల్లా కాకుండా తనకు బాధ్యత ఉందని విస్పష్టం చేశారు. తెలంగాణ తెచ్చిన నేతగా, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుపుతున్న నేతగా తాను చెప్తున్నానని ప్రకటించారు. ప్రజలు గెలవాలని ఉద్బోధించారు. ఒక దశలో 'ఫర్ సపోజ్... మీరు ఓడగొడితే రెస్ట్ తీసుకుంటం. మాకు వచ్చేదేమీ లేదు పోయేదేమీ లేదు. నష్టపోయేది ప్రజలే. చెప్పుడు మా బాధ్యత. తెలంగాణ కోసం కొట్లాడిన వాళ్లుగా తెలంగాణను ఓ దరికి తీసుకువస్తున్న వాళ్లుగా మీకు చెప్పడం మా కర్తవ్యం' అని సీఎం కేసీఆర్ స్ఫటిక సదృశ్యంగా చెప్పారు.

కాంగ్రెస్, బీజేపీలపై కదనభేరి

అధికారమే పరమావధిగా, అందుకోసమే రాజకీయాలు అన్నట్టుగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీ విధానాలను కేసీఆర్ తూర్పారబట్టారు. గతంలో జానారెడ్డి లాంటి నాయకులు మాట తప్పినట్టే తాజాగా కర్ణాటకలో కాంగ్రెస్ మాట తప్పిన పాలనను తనదైన శైలిలో ఏకరువు పెట్టారు. 'నాడు అసెంబ్లీ సాక్షిగా రెండేండ్లలో 24 గంటల కరెంటు తెలంగాణలో ఇస్తామని దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని వాగ్దానం నేను చేసిన. చెప్పినట్టు చేసిన. అప్పుడు కాంగ్రెస్ నేత జానారెడ్డి.. 24 గంటల కరెంటు ఇస్తే తాను రాజీనామా చేసి గులాబీ కండువా కప్పుకొని ప్రచారం చేస్తానని చెప్పి, నేడు మాట తప్పాడు' అని గుర్తుచేశారు. 'మొన్న కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు 24 గంటలు కరెంటు ఇస్తమని కోసిన కోతలు నెరవేరకపోవడంతో.. అక్కడి ప్రజలు తిరగబడుతున్నారు. అక్కడి కాంగ్రెస్ నాయకులు కొడంగల్, గద్వాలకు వచ్చి కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని ధర్నాలు చేస్తున్నారు' అని ఆ పార్టీ మాటతప్పిన గత వర్తమాన చరిత్రను సీఎం కేసీఆర్ వివరించారు. అదే సమయంలో బీజేపీ నాటకీయ కుట్రలను పటాపంచలు చేశారు. 'ఎన్నికల వేళ బీజేపీ నుంచి ముఖ్యమంత్రులు దిగుతారు. మనం చేసే పనుల్లో పదిశాతం కూడా పనులు చేయని సన్నాసులు మనకు నీతులు చెప్తారు' అని నిప్పులు చెరిగారు.

ఆలోచించి ఓటెయ్యాలె..

ఎన్నికలు రాంగనే ఎవరేది పడితే అది చెప్తే విని ఊరుకోకూడదని కేసీఆర్ ప్రజలకు హితవు పలికారు. ఎవరొస్తే తెలంగాణ మంచిగుంటదో ఆలోచించి ఓటెయ్యాలని, లేదంటే తెలంగాణ ఆగమైతది..కుక్కలు, నక్కలు చింపిన తెలంగాణ అయితది' అని తెలిపారు. మొత్తంగా నిన్న మొన్నటిదాకా ప్రజా ఆశీర్వాద సభల్లో కేసీఆర్ ప్రసంగానికి.. గురువారం నాటి పదునెక్కిన భావవ్యక్తీకరణకు నడుమ తెలంగాణ ఆర్తి.. భవిష్యత్తు చిత్రణను స్పష్టం చేశారనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

కేసీఆర్ ధర్మాగ్రహం

ఉమ్మడి పాలమూరులో వెలిసిన గంజికేంద్రాలు, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ పీడను వదిలించేందుకు తాను పడిన శ్రమను, పడ్డ క్షోభను కేసీఆర్ కండ్లకు కట్టారు. 'పాలమూరులో గంజికేంద్రాలు పెట్టిన నాడు, గొంతులెండి కిలోమీటర్ల కొద్ది బిందెలు పట్టుకొని నీళ్లకోసం వెళ్లిన నాడు, అర్ధరాత్రి కరెంటుకోసం పోతే పాములు, తేళ్లు కుట్టి చనిపోయిన నాడు, కరువును తట్టుకోలేక ఏడ్చుకుంటూ బొంబాయికి వలసపోయిన నాడు ఈ కొడుకులు ఒక్కడైనా ఉన్నడా? ఎవడైనా వచ్చిండా? రేపు ఉంటరా? బహురూపులుగా వచ్చేవారిని తరిమికొట్టండి' అని కేసీఆర్ ధర్మాగ్రహాన్ని ప్రదర్శించారు. 'ఇన్నాళ్లూ మీ బిడ్డగా నేను పోరాటం చేశాను. ఇప్పుడు మీరు పోరాటం చేయాల్సిన సమయం వచ్చింది'అని హితబోధ చేశారు. తెలంగాణను పోరాడి సాధించుకున్నామని, తెలంగాణ ఒకడు పెట్టిన భిక్షకాదని పునరుద్ఘాటించారు. ఎన్నికలవేళ ప్రజలు ఆగం కాకూడదని చెప్పారు.

కేసీఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

- మంత్రి జగదీశ్‌రెడ్డి

ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కొట్లాడి సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించారని మంత్రి జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. స్వరాష్ట్రంలో సాగునీటి వనరులు పెంచి నేడు దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణను తీర్చిదిద్దారని తెలిపారు. అత్యధిక ఫ్లోరైడ్ సమస్యతో బాధపడుతున్న మునుగోడు గోడు తీర్చేందుకు మిషన్ భగీరథను ప్రారంభించి, ఇంటింటికీ నల్లా ద్వారా మంచినీటిని అందించారని, ఫ్లోరైడ్ భూతాన్ని తరిమికొట్టారని చెప్పారు. రాబోయే రోజుల్లో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి, మునుగోడు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయనున్నట్టు తెలిపారు. డబ్బుతో రాజకీయం చేసే వాళ్లను నమ్మకూడదని ప్రజలకు సూచించారు. మునుగోడు ఎమ్మెల్యేగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని మరోసారి గెలిపించి ఈ ప్రాంత అభివృద్ధి కోసం సహకరించాలని కోరారు.

మరోసారి అవకాశం ఇవ్వండి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల

మునుగోడు గడ్డపై సీఎం కేసీఆర్ కాలు పెట్టడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఉద్యమ కాలంలో కేసీఆర్ ఈ ప్రాంతంలో కలియతిరిగారని, సీఎం కాగానే మునుగోడుకు మంచినీళ్లు ఇవ్వాలని చౌటుప్పల్‌లో మిషన్ భగీరథ పైలాన్‌ను ప్రారంభించారని చెప్పారు. చర్లగూడెం ప్రాజెక్టు కడుతుంటే అనేక కేసులు పెట్టారని, అన్నింటినీ తిప్పికొట్టి నేడు ప్రాజెక్టు పనులు కొనసాగేలా చేశారని చెప్పారు. సీఎం కేసీఆర్ చండూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేశారని, రూ.570 కోట్ల నిధులు ఇచ్చి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. కారును గెలిపిస్తే కారు నిండా నిధులు ఇస్తామని చెప్పి మాట తప్పకుండా ఇచ్చారని చెప్పారు. మరోసారి అవకాశం ఇస్తే.. ఈ ప్రాంత అభివృద్ధి కోసం తన రక్తం ధార పోస్తానని, కేసీఆర్, మంత్రుల దీవెనలతో మునుగోడును మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.

కెనరా బ్యాంక్ केनरा बैंक Canara Bank
భారత ప్రభుత్వ రంగ సంస్థ
भारत सरकार का उपक्रम
A Government of India Undertaking
Together We Can

30 సెప్టెంబర్ 2023 నాడు ముగిసిన త్రైమాసిక / అర్ధ సంవత్సర కాలానికి (స్వతంత్ర / ఏకీకృత) ఆడిట్ చేయబడని (సమీక్షించబడిన) ఆర్థిక ఫలితాలు

కెనరా గృహ ఋణం వడ్డీ రేటు 8.40% నుంచి
కెనరా వాహన ఋణం వడ్డీ రేటు 8.70% నుంచి

ప్రపంచవ్యాప్త వ్యాపారం ₹21,56,181 కోట్లు 10.12% వృద్ధి
స్థూల అడ్వాన్సులు ₹9,23,966 కోట్లు 12.11% వృద్ధి
నికర వడ్డీ ఆదాయం ₹8,903 కోట్లు 19.76% వృద్ధి
నికర లాభం ₹3,606 కోట్లు 42.81% వృద్ధి
నిర్వహణ లాభం ₹7,616 కోట్లు 10.30% వృద్ధి
ఈక్విటీపై రాబడి 22.51% 514 బిపిఎస్ పైకి
పి సి ఆర్ 88.73% 337 బిపిఎస్ పైకి
సి ఈ టి-1 11.58% 44 బిపిఎస్ పైకి
ఆదాయానికి భర్తు 43.68% 53 బిపిఎస్ క్రిందకి
నికర నిరర్థక ఆస్తులు 1.41% 78 బిపిఎస్ క్రిందకి
Y-o-Y

(₹ కోట్లలో)

క్ర. సం.	వివరములు	స్వతంత్ర					ఏకీకృత				
		30.09.2023 న ముగిసిన త్రైమాసికం (ఆడిట్ కాని)	30.09.2022 న ముగిసిన త్రైమాసికం (ఆడిట్ కాని)	30.09.2023 న ముగిసిన అర్ధ సంవత్సరం (ఆడిట్ కాని)	30.09.2022 న ముగిసిన అర్ధ సంవత్సరం (ఆడిట్ కాని)	31.03.2023 న ముగిసిన సంవత్సరం (ఆడిట్ చేయబడినది)	30.09.2023 న ముగిసిన త్రైమాసికం (ఆడిట్ కాని)	30.09.2022 న ముగిసిన త్రైమాసికం (ఆడిట్ కాని)	30.09.2023 న ముగిసిన అర్ధ సంవత్సరం (ఆడిట్ కాని)	30.09.2022 న ముగిసిన అర్ధ సంవత్సరం (ఆడిట్ కాని)	31.03.2023 న ముగిసిన సంవత్సరం (ఆడిట్ చేయబడినది)
1.	నిర్వహణల నుండి మొత్తం ఆదాయం (నికర)	31,472.18	24,932.19	61,295.26	48,284.15	1,03,186.98	33,891.21	32,259.41	66,150.62	51,097.64	1,11,209.76
2.	నికర లాభం / (నష్టం) (పన్ను, అసాధారణమైన మరియు / లేదా అసాధారణ అంశాల ముందు)	5,007.63	3,268.67	9,892.72	6,184.85	14,173.00	5,218.30	3,462.95	10,316.62	6,545.60	14,873.61
3.	పన్నుకు ముందు నికర లాభం / (నష్టం). (అసాధారణమైన మరియు / లేదా అసాధారణ అంశాల తర్వాత)	5,007.63	3,268.67	9,892.72	6,184.85	14,173.00	5,218.30	3,462.95	10,316.62	6,545.60	14,873.61
4.	పన్నుకు తరువాత నికర లాభం / (నష్టం) - (అసాధారణమైన మరియు / లేదా అసాధారణ అంశాల తర్వాత)	3,606.14	2,525.47	7,140.98	4,547.50	10,603.76	3,797.67	2,705.55	7,536.60	4,885.32	11,254.75
5.	ఆ కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం [ఆ కాలానికి లాభం / (నష్టం) కలిగియున్నది (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)]	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి
6.	చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్	1,814.13	1,814.13	1,814.13	1,814.13	1,814.13	1,814.13	1,814.13	1,814.13	1,814.13	1,814.13
7.	రిజర్వ్స్ (రివాల్యుయేషన్ రిజర్వ్ మినహా)					64,318.01					68,750.39
8.	సెక్యూరిటీస్ ప్రీమియం అకౌంట్	13,919.01	13,919.01	13,919.01	13,919.01	13,919.01	13,983.85	13,983.85	13,983.85	13,983.85	13,983.85
9.	నికర విలువ	67,479.91	55,765.87	67,479.91	55,765.87	60,195.34	72,198.71	59,976.27	72,198.71	59,976.27	64,556.51
10.	పెయిడ్ అప్ డెట్ క్యాపిటల్/ అవుట్ స్టాండింగ్ డెట్	35,736.10	31,736.10	35,736.10	31,736.10	30,736.10					
11.	మిగిలి ఉన్న రిడీమబుల్ ప్రిఫరెన్స్ షేర్లు	-	-	-	-	-					
12.	డెట్ ఈక్విటీ రేషియో	0.53	0.57	0.53	0.57	0.51					
13.	ఒక్కో షేర్‌కి సంపాదన (ఒక్కొక్కటి రూ.10/-) (కొనసాగించబడుతున్న మరియు నిలిపివేసిన కార్యకలాపాల కోసం)										
	1. బేసిక్	19.88	13.92	39.36	25.07	58.45	20.93	14.91	41.54	26.93	62.04
	2. డైల్యూటెడ్	19.88	13.92	39.36	25.07	58.45	20.93	14.91	41.54	26.93	62.04
14.	క్యాపిటల్ రెడెంప్షన్ రిజర్వు	-	-	-	-	-	-	-	-	-	-
15.	డెబెంచర్ రెడెంప్షన్ రిజర్వు	-	-	-	-	-	-	-	-	-	-
16.	డెట్ సర్వీస్ కవరేజ్ రేషియో	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు
17.	ఇంటరెస్ట్ సర్వీస్ కవరేజ్ రేషియో	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు

వివరణ:
1. 2015, సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు కావలిసిన వాటిని తెలియజేయుట) నియమావళులలోని నియమావళి 33 మరియు నియమావళి 52 కింద స్టాక్ ఎక్స్ఛేంజెస్‌తో త్రైమాసిక / అర్ధ సంవత్సర ఆర్థిక ఫలితాలు యొక్క సవివరమైన నమూనా నుంచి పై సమాచారం గ్రహించబడింది. త్రైమాసిక / అర్ధ సంవత్సర ఆర్థిక ఫలితాలు యొక్క సవివరమైన పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజెస్ యొక్క వెబ్‌సైట్లలో (BSE: www.bseindia.com మరియు NSE: www.nseindia.com) మరియు బ్యాంక్ వెబ్‌సైట్‌లో (www.canarabank.com) లభించును.
2. మొత్తం సమగ్ర ఆదాయం మరియు ఇతర సమగ్ర ఆదాయానికి సంబంధించిన సమాచారం Ind AS ఇంకనూ బ్యాంకుకు వర్తించనందున ఇవ్వబడలేదు.

స్థలం: బెంగళూరు
తేదీ:26.10.2023

భవేంద్ర కుమార్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్
హర్దీప్ సింగ్ అహ్లూవాలియా ఎగ్జిక్యూటివ్ డైరక్టర్
అశోక్ చంద్ర ఎగ్జిక్యూటివ్ డైరక్టర్
దేబాషిష్ ముఖర్జీ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్
కె సత్యనారాయణ రాజు ఎమ్‌డి & సిఇఓ

www.canarabank.com
1 Bank Number 1800 1030